



# అడవికి సువార్తను తీసుకెళ్లడం

**పాపువా న్యూ గినియా -ఆంద్రూ**

పాపువా న్యూ గినియా యొక్క పచ్చని, దట్టమైన అడవి ప్రాంతంలో నున్న ఆంద్రూ అనే యువకుడు తన జీవితాన్ని శాశ్వతంగా మార్చే దేవుని పిలుపును విన్నాడు.

క్రైస్తవ కుటుంబంలో జన్మించిన ఆంద్రూ కేవలం దేవుని ప్రేమను తెలియచేయు కథలు వింటూ పెరిగాడు. కానీ పాస్టర్ టామ్ కారవా తన గ్రామీణ గ్రామానికి వచ్చిన రోజు దేవుని గురించి అంతకు ముందు తాను వినినది కాక కొన్ని క్రొత్త విషయాలను విన్నాడు. యేసు క్రీస్తు రెండవ రాకడ, మరియు సబ్బాతు సత్యం గురించి ఉత్తేజకరమైన సందేశాలతో, పాస్టర్ టామ్ కారవా బోధిస్తూ, ఆంద్రూ లో నున్న ఉత్సాహాన్ని, ఆసక్తిని మేల్కొల్పాడు. బైబిల్ గురించి మరియు సాధారణ ప్రజలను అసాధారణమైన పనులు చేయమని పిలుపునిచ్చే దేవుని గురించి మరింత అర్థం చేసుకోవాలనే ఆత్రుతతో ఆంద్రూ ప్రతి ప్రార్థనా సమావేశానికి హాజరయ్యాడు.

త్వరలోనే , ఆంద్రూ స్థానిక ఎడ్వెంటిస్ట్ సంఘంలో చురుకుగా పనిచేయ సాగాడు. రెండు సంవత్సరాల పాటు , అతనిలో పెరుగుతున్న ఆసక్తి మరియు అభిరుచిని బట్టి, పరిశుద్ధ లేఖనాలను అధ్యయనం చేశాడు. దేవుని వాక్యం కేవలము నమ్మడం కంటే మరి ఎక్కువ సేవ చేయాలనే కోరిక అతనిలో రగిలింది – అతను నాయకత్వం వహించాలని, వాక్యం ప్రకటించాలని మరియు పరిచర్య చేయాలని కోరుకున్నాడు.

అప్పుడు దేవుడు అతనికి ఒక అవకాశం అనుగ్రహించాడు. స్థానిక ఎడ్వెంటిస్ట్ చర్చి జిల్లా డైరెక్టర్ ఆంద్రూ సామర్థ్యాన్ని గుర్తించి, అతన్ని మిషనరీ ట్రైనింగ్ పంపడానికి ముందుకొచ్చాడు. అందుకు ఆంద్రూ అంగీకరిస్తే, అతను దేశంలోని మారుమూల అరణ్య ప్రాంతాలలో ఒకదానిలో స్వచ్ఛంద పాస్టర్( వాలంటీర్ పాస్టర్ ) అవుతాడు.

ఆంద్రూ అవును అని చెప్పి సవాలు, విశ్వాసం మరియు అద్భుతాలతో కూడిన జీవితంలోకి అడుగుపెట్టాడు. ఆంద్రూ కు దేవుని సేవపై ఉన్న ఆసక్తి

అతన్ని అడవిలో చాలా లోపలకు ఉన్న గ్రామాలకు తీసుకెళ్లింది. కొన్ని గ్రామాలు చాలా దూరంలో ఉన్నాయి, వాటిని చేరుకోవడానికి మూడు రోజులు నడక, నది దాటడం మరియు పొదల్లో నిద్రపోవడం జరిగేది. అతను యేసు శుభవార్తను పంచుకోవడం అను ఒకే ఒక మిషనరి ఉద్దేశం ద్వారా ముందుకు సాగాడు.

కానీ ఆండ్రూ కి అనేక సవాలులు ఎదురయ్యాయి. ఈ సవాళ్లు కేవలం శారీరకపరమైనవి మాత్రమే కావు. “నేను గ్రామస్తులతో ప్రార్థనలు చేస్తూ, బోధిస్తూ రోజులు గడిపేవాడిని” అని ఆండ్రూ అన్నాడు. “కొందరు అంగీకరిస్తారు, మరికొందరు తిరస్కరిస్తారు. నేను ముందుకు సాగడం నేర్చుకున్నాను కానీ ఎప్పుడూ వదులుకోను.”అని చెప్పాడు.

ఆధ్యాత్మిక వ్యతిరేకత మొదలయ్యింది. కొన్ని సమాజాల ప్రజలు ఎడ్వెంటిస్టులను అనుమానించేవారు. మరియు ఆండ్రూ కొన్నిసార్లు కఠినమైన మాటలు మరియు దురుసుగా మాట్లాడే ప్రజలను ఎదుర్కొన్నాడు. కానీ మారుతున్న కొందరి జీవితాలను చూసి తనను తానూ ధైర్యపరుచుకుంటూ అతను ముందుకు సాగాడు. రోగులు స్వస్థత పొందడం, ప్రజల హృదయాలు దేవుని కొరకు తెరవబడడం మరియు క్లిష్టమైన పరిస్థితులస్థానంలో సత్యము వేళ్ళూనుకోవడం అతను చూశాడు.

అడవిలో మిషనరీగా అతని జీవితం కష్టంగా ఉండటమే కాదు – తరచుగా హృదయ విదారకంగా ఉండేది. ఆండ్రూ మరియు అతని భార్యకు ఆహారం, డబ్బు లేదా సహాయం లేని రోజులు ఉన్నాయి. ఒక వారం, వారు కనీసం

ఒకపూట ఒక్క భోజనం కూడా లేకుండా గడిపారు. వారికి మిగిలి ఉన్న ఏకైక బలము దేవుని పై ఆధారపడటం అడవిలో, ఇంట్లో కూర్చుని, వారు దేవునిని స్తుతించడం ప్రారంభించారు.

వారు పాడుతుండగా, ఒక అపరిచితుడు కనిపించాడు. “అతను మమ్మల్ని బయట చూడమని అడిగాడు,” మేము బయటికి వెళ్లి చూచినప్పుడు మాకు ఆహారం దొరకలేదు. కానీ మాకు డబ్బు దొరికింది. దేవుడు ఏర్పాటు పంపాడు.” అని ఆండ్రూ గుర్తుచేసుకున్నాడు.

అలాంటి క్షణాలు ఆండ్రూ విశ్వాసానికి మూలస్తంభాలుగా మారాయి.

2012లో, దేవుడు ఆండ్రూ కు మరొక అవకాశం కల్పించాడు. ఆస్ట్రేలియన్ ఎడ్వెంటిస్ట్ పైలట్ స్పాన్సర్షిప్ కారణంగా, ఆండ్రూ ఒమౌరా అడ్వెంటిస్ట్ స్కూల్ ఆఫ్ మినిస్ట్రీలో చేరాడు. అప్పట్లో ఆ సంస్థ చాలా చిన్నదిగా ఉండేది, కానీ నేటిలాగే, అది ఒక ముఖ్యమైన ప్రయోజనాన్ని అందించిందని అతను

గుర్తుచేసుకున్నాడు. 200 కంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్న చర్చికి సేవ చేయడానికి నియమించబడే ముందు, ఆండ్రూ ఒక సంవత్సరం పాటు శిక్షణ పొందాడు, బైబిల్ సత్యాలను మరియు ఆచరణాత్మక నైపుణ్యాలను ఎలా పంచుకోవాలో నేర్చుకున్నాడు. కేవలం ఒక సంవత్సరంలో, అతని ప్రయత్నాలు 120 బాప్తీస్మాలు మరియు సరికొత్త చర్చి నిర్మాణానికి దారితీశాయి.

అయితే, ఆండ్రూ ఎన్నడూ మరువలేనట్టి అత్యంత మరపురాని క్షణం PNG ఫర్ క్రైస్ట్ సమయంలో వచ్చింది, ఇది జనరల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు టెడ్ విల్సన్ గారు " క్రీస్తు కొరకు పాపువా న్యూ గినియా" (పాపువా న్యూ గినియా ఫర్ క్రైస్ట్) అనే దేశవ్యాప్త సువార్తిక పిలుపునిచ్చియున్నారు. ప్రచారం కొరకు . ఒక మారుమూల అడవి గ్రామంలో, ఆండ్రూ విశ్వాసంతో, పరిచర్య చేసి, 874 మంది కొత్త సభ్యులకు బాప్తిస్మం తీసుకోనుటలో సహాయం చేశాడు. వారిని దేవుని శాశ్వత కుటుంబంలోకి నడిపించాడు.

జీవితాన్ని మార్చిన ఈ అనుభవం ఆండ్రూ పొందిన సువార్త పిలుపును మరింత బలపర్చింది. కొన్ని నెలల తర్వాత, దేవుడు తన ఆధ్యాత్మిక నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి మరొక అవకాశాన్ని అందించాడు. పాపువా న్యూ గినియాలోని ఎడ్వెంటిస్ట్ చర్చి ఆండ్రూను అధునాతన శిక్షణ కోసం ఒమౌరా అడ్వెంటిస్ట్ స్కూల్ ఆఫ్ మినిస్ట్రీకి వెళ్ళడానికి స్పాన్సర్ చేసింది. అతను ముందు ఉన్న అది అడవి మార్గం లేదా నగర వీధి అయినను పరిచర్య చేయుటకైనను సిద్ధమవుతున్నాడు.

"దేవుడు నన్ను పంపు చోటికి వెళ్ళడానికి నేను నా హృదయాన్ని సిద్ధం చేసుకున్నాను" . "నేను ఎక్కడికి వెళ్ళినా, దేవుని పని చేయడంలో ఎల్లప్పుడూ ఒక ఆశీర్వాదం ఉంటుంది."అని ఆండ్రూ దృఢంగా చెప్పాడు

ఈ త్రిమాసంలో పదమూడవ సబ్బాతు కానుకలు ఒమౌరా ఎడ్వెంటిస్ట్ స్కూల్ ఆఫ్ మినిస్ట్రీ ద్వారా పురుషులను మరియు స్త్రీలను పాపువా న్యూ గినియాలో సువార్తను పంచుకోవడానికి సన్నద్ధం చేయడంలో సహాయపడుతుంది. ధారాళముగా మీరు సమర్పించుచున్న కానుకలను బట్టి మీకు మా కృతజ్ఞతలు.

గ్రేస్లిన్ లాయిడ్కు, ఆండ్రూ సిపియాయ్ చెప్పిన సాక్ష్యము